


# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం 02-02-2024 సంపుటి : 06 సంచిక : 144 పేజీలు : 8 వెల : రూ 3-00




## రూ.47.66లక్షల కోట్లతో మధ్యంతర బడ్జెట్..

న్యూ డిల్లీ ఫిబ్రవరి 1( విభారె) కేంద్ర ఆర్ధిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. కేంద్ర బడ్జెట్‌లో వివిధ శాఖలు, పథకాలకు కేటాయింపులు చేశారు. బడ్జెట్ పరిమాణం మొత్తం రూ.47.66లక్షల కోట్లు కాగా.. వివిధ మార్గాల ద్వారా ఆదాయం రూ.30.80లక్షలకోట్లుగా అంచనా వేశారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ గత 10 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే ఇది సాధ్యమైందన్నారు. ఆయన ప్రధాని అయ్యాక ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని.. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ మంత్రంతో ప్రభుత్వం సవాళ్లను ఎదుర్కొన్నట్లు వివరించారు.

### బడ్జెట్‌లో వివిద శాఖలు.. పథకాలకు కేటాయింపుల ఇలా..


మౌలిక వసతుల రంగానికి రూ.11.11లక్షల కోట్లు
రక్షణశాఖకు రూ.6.2లక్షల కోట్లు
రైల్వేశాఖకు రూ.2.55లక్షల కోట్లు
హోంశాఖకు రూ.2.03లక్షల కోట్లు
వ్యవసాయం, రైతుల సంక్షేమానికి రూ.1.27లక్షల కోట్లు
గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.1.77లక్షల కోట్లు
ఉపరితల రవాణా, జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.2.78లక్షలకోట్లు
ఆహారం, ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.2.13లక్షల కోట్లు
రసాయనాలు, ఎరువుల కోసం రూ.1.68లక్షలకోట్లు
కమ్యూనికేషన్ రంగానికి రూ.1.37లక్షలకోట్లు
గ్రామీణ ఉపాధిహామీ పథకానికి రూ.86వేలకోట్లు
ఆయుష్మాన్ భారత్ పథకానికి రూ.7500కోట్లు
పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ.6,200కోట్లు
సెమీ కండక్టర్లు, డిస్‌ప్లే ఎకో వ్యవస్థల తయారీకి రూ.6,903కోట్లు
సోలార్ విద్యుత్ గ్రిడ్‌కు రూ.8500కోట్లు

## కృష్ణా బోర్డు ప్రాజెక్టుల నిర్వహణకు
## ఏపీ,తెలంగాణ అంగీకారం




హైదరాబాద్: ( విభారె) కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టుల ఆపరేషన్‌కు ఏపీ, తెలంగాణ అంగీకారం తెలిపాయి. హైదరాబాద్‌లో కృష్ణా రివర్ బోర్డు సమావేశం గురువారం జరిగింది.అనంతరం మీడియాతో ఏపీఈఎన్‌సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ, బోర్డు పరిధిలో మొత్తం 15 కాంపోనెంట్స్‌లో 9 తెలంగాణ, 6 ఆంధ్రప్రదేశ్‌వి ఉన్నాయని, కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత పై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు."ఆపరేషన్ కోసం ఇరు రాష్ట్రాల నుంచి స్టాఫ్ కేటాయింపు ఉంటుంది. వాటర్ కేటాయింపులపై త్రిసభ్య కమిటీ దే తుది నిర్ణయం. ప్రాజెక్టుల ఆపరేషనల్ ప్రోటోకాల్ త్రిసభ్య కమిటీ అప్పుడున్న పరిస్థితుల్లో తీసుకుంటారు. లెఫ్ట్ మెన్ కెనాల్ నుంచి రెండు టీఎంసీ, మార్చిలో రైట్ మెన్ కెనాల్ నుంచి మూడు టీఎంసీలు ఏపీకి విడుదలకు ఒప్పుకున్నారన్నారు. ఏప్రిల్ ఐదు టీఎంసీ లు ఏపీకి ముందుగానే ఉన్నాయి. ప్రాజెక్టుల ఆపరేషన్ కోసం తెలంగాణ ఒప్పుకుందని నారాయణరెడ్డి వెల్లడించారు.తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ మాట్లాడుతూ, ప్రాజెక్టుల ఆపరేటింగ్ అంతా కేఆర్ఎంబీకి ఇచ్చామని, పవర్ స్టేషన్స్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. నాగార్జున సాగర్ తెలంగాణ, శ్రీశైలం ఏపీ చూసుకుంటుంది. ప్రాజెక్టులన్నీ ఇక నుంచి బోర్డు పరిధిలో నడుస్తాయి. మా డిమాండ్స్ అన్ని కేంద్రానికి లేఖలు రాశాం.ఇంకాఅక్కడనుంచినిర్ణయం రాలేదు"అనిఆయనపేర్కొన్నారు."నీటి వాటాల పంపకంపై త్రిసభ్య కమిటీనే నిర్ణయం తీసుకుంటుంది. ప్రాజెక్టుల వద్ద భద్రత అనేది పరిస్థితిని బట్టి బోర్డు కనుసన్నల్లో జరుగుతుంది. కేఆర్ఎంబీ పరిధిలో ఉన్న 15 హౌట్లెట్స్ బోర్డు పరిధిలోకి వెళ్తాయి. ప్రాజెక్టులను పూర్తిగా అప్పగించలేదు ఆపరేషనల్, నీటి విడుదల బోర్డు చూసుకుంటుంది. సీఆర్‌పీఎఫ్ సైతం కృష్ణా బోర్డు పరిధిలోనే ఉంటాయి. నిర్వహణ కోసం స్టాఫ్ కేటాయింపు 40: 45 కావాలని అడుగుతున్నారు" అని మురళీధర్ వివరించారు.

## నిజం గెలవాలి..-నారా భువనేశ్వరి



నెల్లూరు,( విభారె) మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక అసువులు బాసిన బాధిత కుటుంబా లను నార భువనేశ్వరి పరామర్శిస్తున్నారు. నెల్లూరు జిల్లా కొండాపురం మండలం కొమ్మి గ్రామంలో చంద్రబాబు అరెస్టు పై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలకు కలత చెంది భోజనము తీసుకోక అనారోగ్యం పాలై మృతి చెందిన తాటిపర్తి సుధాకర్ కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. బాధిత కుటుంబానికి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నారా భువనేశ్వరుని చూసేందుకు పెద్ద ఎత్తున మహిళలు కొమ్మి గ్రామానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ,టిడిపి నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యాటకంగా లక్షద్వీప్ అభివృద్ధి

**ఆధ్యాత్మిక టూరిజాన్ని ప్రోత్సహిస్తాం**
**టూరిజం ప్రోత్సాహానికి వడ్డీలేని రుణాలు**
**బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ వెల్లడి**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి1( విభారె) : దేశంలో టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని కేంద్ర అర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంట్‌లో గురువారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024-25పై మంత్రి ప్రసంగించారు. దేశంలో ఆధ్యాత్మిక టూరిజాన్ని ప్రోత్సహిస్తామని ఆమె తెలిపారు. టూరిస్ట్ హబ్ గా లక్షద్వీప్ ను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. లక్షద్వీప్ లో టూరిజం అభివృద్ధికి మౌళిక వసతులను పెంచనున్నట్లు చెప్పారామె. టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు అయోధ్యలో రామాలయం నిర్మించామని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారతే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు. దేశంలో పౌర విమానయాన రంగాన్ని బలోపేతం చేస్తున్నామని..1000 కొత్త విమానాల కొనుగోలుకు ఆర్డర్ కూడా ఇచ్చామని ఆమె తెలిపారు. దేశంలోని మరిన్ని నగరాలకు మెట్రో రైళ్లు విస్తరించనున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా కొత్త రోడ్, రైలు కారిడార్లను అందుబాటులోకి తెస్తున్నామని.. మూడు మేజర్ రైల్వే కారిడార్ల నిర్మాణం జరుగుతుందని మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.దేశంలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిని వేగవంతం చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పర్యాటక రంగంలో అభివృద్ధి వేగవంతమవుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ క్రమంలో టైర్ 2, టైర్ 3 నగరాలను విమానాల ద్వారా అనుసంధానిస్తామని తెలిపారు. దీంతోపాటు లక్షద్వీప్‌లో కొత్త ప్రాజెక్టులు ప్రారంభమవుతాయని అన్నారు. భారతీయులు పెద్ద సంఖ్యలో వెళ్లే ద్వీప సమూహ దేశమైన మాల్దీవులతో దౌత్యపరమైన వివాదం తర్వాత చాలా మంది భారతీయులు లక్షద్వీప్‌ను ప్రత్యామ్నాయ గమ్యస్థానంగా చూస్తున్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలో పర్యాటక రంగంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తామన్నారు. 75 వేల కోట్ల రుణాన్ని వడ్డీ లేకుండా ఇచ్చామని ప్రస్తావించారు. ఎఫ్‌డీఐలు కూడా 2014 నుంచి 2023కి భారీగా పెరిగాయని అన్నారు.జీవ ఇంధనం కోసం ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రజా రవాణా కోసం ఈ వాహనాలు అందుబాటులోకి వస్తాయి. రైల్వే సముద్ర మార్గాన్ని అనుసంధానం చేయడంపై కూడా దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో పూర్తి బ్జడెట్ జూలైలో వస్తుందని నిర్మల వెల్లడించారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను ఇందులో ప్రదర్శించనున్నారు. మౌలిక సదుపాయాల కోసం 11 శాతం ఎక్కువగా ఖర్చు చేయనున్నారు. జనాభా పెరుగుదలపై కమిటీని ఏర్పాటు చేశారు.

# ఈఎస్ఐ కేసులో అచ్చెన్నాయుడుపై ఛార్జ్‌షీటు

**గవర్నర్ అనుమతి లేదంటూ**
**ఎసిబి కోర్టు తిరస్కరణ**

)అమరావతి,ఫిబ్రవరి1 ( విభారె) : ఈఎస్ఐ కేసులో అచ్చెన్నాయుడుపై చార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకునేందుకు ఏసిబి కోర్టు నిరాకరించింది. విజయవాడ ఏసీబీ కోర్టులో చార్జిషీట్ వేసేందుకు సీఐడీ అధికారులు వచ్చారు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం చార్జిషీట్ వేసేందుకు గవర్నర్ అనుమతి తప్పనిసరి అని న్యాయమూర్తి స్పష్టం చేశారు. చార్జిషీట్ పరిగణలోకి తీసుకోలేమని న్యాయమూర్తి తెలిపారు. అయితే పరిగణలోకి తీసుకోవచ్చని చెప్పిన ఏసీబీ తరపు న్యాయవాదులు వాదించారు. దీనికి సంంధించిన కేసుల్లో తీర్పులు ఏమైనా ఉంటే చూపించాలని న్యాయనూర్తి ఆదేశించారు. తరవాత కేసు విచారణ ఫిబ్రవరి 6వ తేదీకి వాయిదా వేశారు.ఇప్పుడీ అంశం సంచలనంగా మారింది. అచ్చెన్నాయుడు మంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ వ్యవహారంలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ.. ఆయన స్వగ్రామం నిమ్మాడలో ఆపరేషన్ చేయించుకుని ఉన్న సమయంలో సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. ఇంటి గోడలు దూకి మరీ తెల్లవారుజామున అచ్చెన్నను అరెస్టు చేశారు. ఒక్క నోటీసు ఇస్తే ఆయన వస్తారు. కానీ అదేమీ ఇవ్వకుండా అలా అరెస్టు చేశారని టీడీపీ నేతలు మండిపడ్డారు. తర్వాత ఆయనను రోడ్డు మార్గం ద్వారా ఆయనను గుంటూరు తీసుకెళ్లారు. ఆ తర్వాత కోర్టులో ప్రవేశ పెట్టారు. కోర్టు రిమాండ్ విధించడంతో కరోనా సమయంలోనూ దాదాపుగా రెండున్నర నెలల పాటు జైల్లో ఉండాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. 2020 జూన్ 12వ తేదీన అచ్చెన్న స్వగ్రామం నిమ్మాడలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టీడీపీ హయాంలో అచ్చెన్నాయుడు కార్మిక శాఖ మంత్రిగా ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి అచ్చెన్నాయుడుతో సహా 12 మందిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. మొత్తం 19 మందిపై కేసు నమోదు చేశారు. ఈ స్కాంలో రూ.151 కోట్ల మొత్తం చేతులు మారాయని ఏసీబీ అధికారులు ప్రకటించారు. ఇందులో మరో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ కూడా నిందితుడిగా ఉన్నట్లు అప్పటి ఏసీబీ జేడీ రవికుమార్ తెలిపారు. కానీ ఆయనను అదుపులోకి తీసుకోలేదు. 2014 నుంచి 2019 మధ్య సాగిన ఈఎస్ఐ స్కాంలో మొత్తం రూ.151 కోట్ల మొత్తం అదనపు చెల్లింపులు జరిగినట్లు ఏసీబీ ఇప్పటికే గుర్తించింది. అయితే మొత్తం ఈఎస్ఐకి కేటాయించిన రూ.970 కోట్ల బడ్జెలో ఈ మొత్తం ఎలా చేతులు మారిందనే అంశంపై తాజాగా ఏసీబీ మరిన్ని ఆధారాలు సంపాదించిందని అధికారులు ప్రకటించారు. వీటికి మాజీ మంత్రి అచ్చెన్నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అంటున్నారు. అయితే మూడేళ్లు అయినా ఇంత వరకూ చార్జిషీటు దాఖలు చేయలేదు. ఇప్పుడు చార్జిషీటు దాఖలు చేసేందుకు ప్రయత్నించారు. కానీ కోర్టు పరిగణనలోకి తీసుకునేందుకు అంగీకరించకపోవడం ఏసీబీ అధికారులకు ఇబ్బందికరంగా మారింది.

# నాగోబాను దర్శించుకోబోతున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి

**నేడు సిఎం రేవంత్ రాకతో భారీగా ఏర్పాట్లు**



ఆదిలాబాద్,ఫిబ్రవరి1 ( విభారె) : ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా.. నేతల కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతోంది. నాగోబా జాతర మేస్రం వంశీయుల (గిరిజనుల) అతి పెద్ద పండుగ. నాగోబా జాతర వేళలో ఆదివాసీలే కాదు ఆదివాసీయేతరులు కూడా పెద్ద ఎత్తున దర్శనం చేసుకుంటారు. నేతలు సైతం భక్తి శ్రద్ధలతో నాగోబాకు మొక్కులు చెల్లించుకుంటారు. అలా మొక్కులు చెల్లించుకుని, దర్శించుకున్న వారిలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి ముందు వరుసలో నిలిచారు. తాజాగా సీఎం హోదాలో తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి దర్శించుకోబోతున్నారు. కెసిఆర్ సిఎంగా ఉ ండగా నాగోబాను దర్శిం చుకోలేక పోయారు. తెలంగాణ రాష్ట్ర పండగగా కొనసాగుతున్న నాగోబాకు తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా ఫిబ్రవరి 2 న రేవంత్ రెడ్డి రాబోతు న్నారు. రేవంత్ రెడ్డి తొలిసారిగా ఎంపీ పదవిలో కొనసాగిన సమయంలో.. 2021 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లి మండలానికి వచ్చి నాగోబాను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆ తరువాత ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపాన్ని సందర్శించి నివాళులర్పించారు. పీసీసీ అధ్యక్షుడిగా నియమితుల య్యాక.. అదే ఏడాది 9 ఆగస్టు 2021న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లిలో నిర్వహించిన 'దళిత-గిరిజన' దండోరా భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. మరుసటి ఏడాది 29 జనవరి 2022న నాగోబాను ముచ్చటగా మూడవసారి దర్శించుకున్నారు. ఆ సమయంలో మరొసారి నాగోబా కు మీారు రావాలని.. ముఖ్యమంత్రిహోదాలో మా దైవాన్ని దర్శించుకోవాలని.. ఆ సమయం దగ్గరలోనే ఉందని.. మెస్రం వంశస్థులు ఆశీస్సులు అందించడం.. సరిగ్గా రెండేళ్లకు ఆ కల నెరవేరడంతో తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా నాగోబాను సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకోబోతున్నారు. పీసీసీ ఛీఫ్ గా నాగోబాను దర్శించుకున్న సమయంలో నాగోబా మురాడి దేవాలయ అభివృద్ధి కోసం సొంతంగా నిధులు అందజేస్తానని వారికి హామీ ఇచ్చారు. రూ.40 లక్షలు మేస్రం వంశీయులకు అందజేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ముచ్చటగా నాలుగోసారి సీఎం హోదాలో తొలిసారి రేవంత్ రెడ్డి నాగోబా ఆలయాన్ని దర్శించుకోబోతున్నారు.అందుకుఅన్నిఏర్పాట్లు చేశారు అధికారులు.ముఖ్యమంత్రితొలి పర్యటన కావడం.. ఛలో ఇంద్రవెల్లి పేరిట విజయభేరి భారీ బహిరంగ సభ నిర్వహించనుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొండత ఉత్సాహం కనిపిస్తోంది. నాగోబాను దర్శించుకున్న ముఖ్యమంత్రుల్లో ముగ్గురు ముఖ్యమంత్రులు ఉమ్మడి రాష్టాన్ని ఏలిన దిగ్గజ నేతలే కావడం విశేషం.

# సంపాదకీయం

శుక్రవారం 02-02-2024

## ఏళ్ల లక్ష్యాన్ని నిర్దేశిస్తూ బడ్జెట్...

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. భారత్‌ను 2047 నాటికి వికసిత భారత్‌గా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె అన్నారు. మోదీ సర్కార్‌కు చెందిన చివరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె మాట్లాడుతూ.. దేశ ప్రజల సగటు ఆదాయం 50 శాతం పెరిగినట్లు తెలిపారు. గడిచిన పదేళ్లలో మహిళల సాధికారత పెరిగిందన్నారు. ట్రిపుల్ తలాక్‌ను చట్టరీత్యా నేరం చేశామన్నారు. ప్రభుత్వ స్కీమ్ కింద 70 శాతం మంది మహిళలకు ఇండ్లు అందజేసినట్లు చెప్పారు. అన్ని రకాల మౌలికసదుపాయాల్ని రికార్డు సమయంలో క్రియేట్ చేస్తున్నట్లు తెలిపారు. భారత అభివృద్ధిలో దేశంలోని అన్ని ప్రాంతాలు భాగస్వామ్యం అవుతున్నాయన్నారు. వన్ నేషన్ వన్ మార్కెట్ వల్ల ద్రవ్యోల్బణం అదుపులో ఉందన్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం మహిళల సంఖ్య పెరిగిందన్నారు. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు ఆమె వెల్లడించారు.ఎన్నికల ముంగిట కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. పన్ను చెల్లింపు దారులకు బిగ్ రిలీఫ్ ఇచ్చారు. కొత్త ట్యాక్స్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఆదాయపు పన్నులను మరింత సులభతరం చేస్తామి వెల్లడించరు. కొత్త ట్యాక్స్ విధానంలో 7 లక్షల వరకూ ఎలాంటి పన్ను లేదని తేల్చి చెప్పారు. పన్నుల శ్లాబులు యథాతథంగా ఉంటాయని వెల్లడించారు.. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విధానంలో ఎలాంటి మార్పులు లేవని వెల్లడించారు. కార్పొరేట్ ట్యాక్స్‌ని 30% నుంచి 22%కి తగ్గించామని తెలిపారు. ప్రత్యక్ష పన్నుల వసూళ్లు మూడు రెట్లు పెరిగాయని తెలిపారుప్రజల ఆకాంక్షలను నెరవేర్చే, సమ్మిళిత వృద్ధికి దారితీసే ఆర్థిక విధానాన్ని ప్రభుత్వం అవలంబిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. బడ్జెట్ - 2024 ప్రసంగంలో కీలక ప్రకటన చేశారు. ఆర్థిక విధానాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రాలతో కలిసి పనిచేస్తున్నామని అన్నారు. 3 కోట్ల ఇళ్లు నిర్మించాలన్న ప్రభుత్వ లక్ష్యం పూర్తయిందని, వచ్చే ఐదేళ్లలో 2 కోట్ల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. రూఫ్ టాప్ సోలార్ స్కీమ్ కింద ప్రజలకు 300 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా అందిస్తామని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి తెలిపారు.మధ్యంతర బడ్జెట్‌కు ముందు కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో ఉపయోగించి భాగాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించింది. మొబైల్ విడిభాగాలపై దిగుమతి సుంకాన్ని 15 శాతం నుంచి 10 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. సిమ్ సాకెట్లు, మెటల్ భాగాలు, సెల్యులార్ మాడ్యూల్స్, ఇతర మెకానికల్ వస్తువులపై దిగుమతి సుంకాన్ని ఇప్పుడు 5 శాతం తగ్గించనున్నట్లు కేంద్రం ప్రకటించింది. మిడిల్ కవర్, మెయిన్ లెన్స్, బ్యాక్ కవర్, జీఎస్ఎం యాంటెన్నా, పీయూ కేస్, సీలింగ్ గాస్కెట్, సిమ్ సాకెట్, స్క్రూలు, ఇతర ప్లాస్టిక్, మెటల్ మెటీరియల్‌లపై కూడా దిగుమతి సుంకాన్ని తగ్గించింది.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో భారతదేశంలో ఫోన్‌లను ఉత్పత్తి చేసే కంపెనీలకు మరింత ఊరట కలుగనుండగా.. దిగుమతి సుంకం తగ్గడంతో మొబైల్‌ఫోన్ల ధరలు సైతం తగ్గే అవకాశాలున్నాయి. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ నివేదికలో స్మార్ట్‌ఫోన్‌ల తయారీకి ఉపయోగించే ఎలక్ట్రానిక్స్ భాగాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించవచ్చని పేర్కొంది. ప్రభుత్వం చర్య మేక్ ఇన్ ఇండియాను ఊతమిస్తుందని చెప్పింది.జన్ ధన్ ఖాతాల్లో డబ్బు వేయడం ద్వారా రూ.2.7 లక్షల కోట్లు ఆదా అయ్యాయని, ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ అత్యున్నత స్థాయిలో ఉందని, ఇదిదేశానికి కొత్త దిశను, కొత్త ఆశలను ఇచ్చిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశ ఆర్థిక పురోగతిలో దేశంలోని అన్ని రాష్ట్రాలు, వర్గాలు సమిష్టిగా లబ్ధి పొందేలా మోదీ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. దశల వారీగా సమయోచితంగా రైతులు పండించే పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రకటిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సర తాత్కాలిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెడుతూ ఈ సంగతి చెప్పారు. 2014లో ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటైనప్పుడు దేశం పలు సవాళ్లను ఎదుర్కొన్నదని, ప్రస్తుతం సుసంపన్నంగా ఎదిగిందని పేర్కొన్నారు. 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ సరఫరా చేయడం ద్వారా ఆహార కొరతపై నెలకొన్న ఆందోళనను తొలగించామన్నారు. తమ ప్రభుత్వం అద్భుతమైన పనితీరు వల్ల దేశ ప్రజలు తిరిగి స్పష్టమైన తీర్పు ఇచ్చి దీవిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు.ఆర్థిక రంగాన్ని మరింత పటిష్ఠం చేసి, మరింత సులభంగా ఆపరేట్ చేయగలుగుతున్నాం. దేశ ద్రవ్యోల్బణంతో ఎదుర్కొన్న కఠిన సవాళ్లను అధిగమించి ద్రవ్యోల్బణ గణాంకాలు తగ్గుముఖం పట్టాయి.

# పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులు రాజకీయాల్లో రాణించాలి

### మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 01-పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులు అన్ని రంగాలతో పాటు రాజకీయాల్లో రాణించాలని మాజీ రాజ్యసభ సభ్యులు, ఆర్యవైశ్య మహాసభ జాతీయ నాయకులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా నూతన అధ్యక్షునిగా భవనాసి నాగ మహేష్ ప్రమాణస్వీకారం గురువారం నంద్యాల పట్టణం సౌజన్య కన్వెన్షన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీజీ వెంకటేష్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి బీసీలకు, ఎస్సీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు అందించాయని, కానీ ఆర్యవైశ్యులను ఓసీలని చెప్పి రాజ్యాంగపరంగా ఎటువంటి హక్కులను కల్పించలేదన్నారు. ఆర్యవైశ్యులు కేవలం వ్యాపారాలు చేసి పన్నులు కట్టే యంత్రాల్లా ఈ ప్రభుత్వాలు చూస్తున్నాయని, అందుకే ఆర్యవైశ్య సంఘాల ద్వారా పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు ఇదొక సదవకాశమని ఆయన పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు అన్ని పార్టీల్లో ఉండాల్సిందేనని వారి స్థాయిని బట్టి వారు రాజకీయంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్య వైశ్యులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని టిజీ వెంకటేష్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆర్య వైశ్యులు సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు. ఏపీ, తెలంగాణ ఆర్య వైశ్య సంఘం భవనాల ఏర్పాటుకు 2 కోట్లు ఇస్తానని టీజీ హామీ ఇచ్చారు. నంద్యాల జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమని, నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నూతన కమిటీ ఆర్యవైశ్య పేదలకు సేవలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్య వైశ్యులకు ఒక నిధిని ఏర్పాటు చేయాలని టీజీ డిమాండ్ చేశారు. వైశ్యులపైన దాడులు చేసిన వారికీ, ఈ జాతిని కించపరిచే వారికీ ఖాబర్దార్ అని టీజీ హెచ్చరించారు. ఐలయ్య ఆర్యవైశ్యులపైన కించపరిచేలా బుక్ రాశారని, ఆ బుక్ ను ఉపసంహరించేంత వరకు వెంటబడ్డామన్నారు. ఆర్యవైశ్య మహాసభకు అధ్యక్షులుగా సత్యనారాయణను ఎంపిక చేశామని, మహాసభ ద్వారా మంచి భవనాలు కట్టి జాతీయ, రాష్ట్రస్థాయిలో ఆర్యవైశ్యులకు సేవలు చేసేందుకే ఆర్యవైశ్య మహాసభ అని ఇందులో రాజకీయాలకు తావు లేదని ఆయన పేర్కొన్నారు.మహాసభ అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ నంద్యాలలో రాజకీయంతో పాటు వ్యాపారవేత్తగా భవనాసి శ్రీరామమూర్తికి మంచి పేరు ఉందని ఆయన లాగానే ఆయన కొడుకు భవనాశి నాగ మహేష్ కూడా రాజకీయంగా, సామాజికంగా సేవలు చేస్తూ ఎదగాలని నూతన అధ్యక్షున్ని ఆయన ఆశీర్వదించారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చిన్న సత్యనారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరివిది ప్రకాష్ రావు రాష్ట్ర నాయకులు షణ్ముగం పోతుల సురేష్ జయంతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నూతన జిల్లా అధ్యక్షునిగా భవనాసి నాగ మహేష్, గౌరవాధ్యక్షులుగా ఖండే శ్యాంసుందర్ లాల్,కార్యదర్శిగా కాల్వ విజయశేఖర్, కోశాధికారిగా మామిళ్ల నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పువ్వాడి భాస్కర్, అదనపు కార్యదర్శిగా మురళి కృష్ణయ్యతో పాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటు వాసవి సేవాదళ్ అధ్యక్షుడిగా శ్యాంసుందర్ గుప్తా, ఆర్యవైశ్య యువజన సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా ధనుంజయ, సతీష్, వాసవి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా సుప్రజ, శ్రీలక్ష్మి లు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పలువురు పట్టణ ప్రముఖులు, ఆర్యవైశ్యులు నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ పుర ప్రముఖులు, ఆర్యవైశ్య ప్రముఖులు,ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 18 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని, పని చేయిస్తున్న వారిపై 07 కేసులు నమోదు

### - రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల, ఫిబ్రవరి 1 : ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమనీలో జిల్లా వ్యాప్తంగా 20 మంది పిల్లలని గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందని, అలాగే 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న



వారిపై ఏడు కేసులు నమోదు చేసినట్టు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. గురువారం రోజున ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్ మెంట్ అధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాలో జిల్లా వ్యాప్తంగా 20 పిల్లలని గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందని,18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై ఏడు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. తరుచూ బాలల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీధి బాలలను చూసినప్పుడు, డయల్ 100 లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు

# ఎపిలో ఒంటరి పోరు దిశగా బిజెపి అడుగులు

### పొత్తులపై టిడిపి, జనసేనలతో కానరాని స్పష్టత వచ్చే ఎన్నికల్లో బలంగా దూసుకు వస్తోన్న కాంగ్రెస్

అమరావతి,ఫిబ్రవరి1(ఆర్ఎన్ఎ): ఎపిలో ఎవరు ఎవరితో పొత్తు పెట్టుకుంటారన్నది తెలియడం లేదు. కేవలం టిడిపి, జనసేన పొత్తులు మాత్రమే పొడిచాయి. బిజెపి ఎవరితో ఉంటుందో తెలియదు. జనసేన తమతోనే అంటున్నా..అలాంటి ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. షర్మిల రాకతో కాంగ్రెస్ కూడా చురుకుగా మారింది. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో చతుర్ముఖ పోటీ తప్పేలా లేదు. కాంగ్రెస్, వైకాపా, బిజెపి, టిడిపి కూటమిలు పోటీ పడబోతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతోందనే అనిపిస్తోంది. జనసేన, టీడీపీతో కలిసి పోటీ చేయాలని ఆ పార్టీ నాయకులతోపాటు బీజేపీలోని ముఖ్య నాయకులు భావించారు. కానీ, ఇందుకు కేంద్ర అధినాయకత్వం సుముఖత వ్యక్తం చేయడం లేదు. గడిచిన కొన్నాళ్ల నుంచి ఏపీలో పొత్తులతోనే బీజేపీ రాజకీయాలను నెరుపుతోంది. మిగిలిన రాష్ట్రాల మాదిరిగా ఏపీలో కనీస స్థాయిలో పార్టీ పుంజుకోవడం లేదు. దీనికి కారణం పొత్తులేనని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. పొత్తు ఉన్నప్పుడు ఒకటి, రెండు స్థానాల్లో విజయం సాధించడం.. లేకపోతే కనీస స్థాయిలో ఓట్లు, సీట్లు సాధించలేని పరిస్థితిలో పార్టీ ఉండడం పట్ల అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే ప్రధాన పార్టీలు నుంచి కీలమైన వ్యక్తులను పార్టీలోకి తీసుకురావడంతోపాటు ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేయడం ఉత్తమమమని ఆ పార్టీ కేంద్ర నాయకత్వం భావిస్తున్నట్టు చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు సీట్లు రాకపోయినా పార్టీ కేడర్‌కు రాష్ట్రంలో ఎదిగే ప్రయత్నాన్ని బీజేపీ చేస్తోందన్న భావనతో క్షేత్రస్థాయిలో గట్టిగా పని చేసేందుకు అవకాశముంటుందని చెబుతున్నారు. ఆ దిశగా ఇప్పుడు బీజేపీ చర్యలను ముమ్మరం చేసినట్టు చెబుతున్నారు. ఇకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంట్ స్థానాలు పరిధిలో బీజేపీ పార్టీ కార్యాలయాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. రానున్న ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే ఉద్దేశంతో బీజేపీ అధిష్టానం ఉండడంతోనే ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. టీడీపీ, జనసేనతో పొత్తు ఉంటుందని బీజేపీలో కొంత మంది నేతలు బలంగా విశ్వసిస్తూ వచ్చారు. బీజేపీ అధినాయకత్వం ఆదేశాలతో పార్లమెంట్ స్థానాలు పరిధిలో కార్యాలయాలు ఏర్పాటుకు ఆదేశాలు రావడం, మరో పక్క జనసేన, టీడీపీ అభ్యర్థుల ప్రకటనకు సిద్ధమవుతుండడంతో పొత్తు లేనట్టేనన్న ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పొత్తు ఉంటటుందని ఆశించిన బీజేపీలోని కొందరు ముఖ్య నేతలు ఏం చేయబోతున్నారన్న చర్చ నడుస్తోంది. పార్టీ అభ్యర్థులను కొద్దిరోజుల్లో ప్రకటించే అవకాశముందని చెబుతున్నారు. ఇప్పటికే కీలక అభ్యర్థులను పోటీలో దింపేందుకు అనుగుణంగా ఆ పార్టీ దృష్టి సారించింది. ప్రధాన పార్టీలు నుంచి బీజేపీలోకి వచ్చే వారిపైనా నాయకులు దృష్టి సారించారు. ఇతర పార్టీల్లోని ముఖ్య నాయకులను ఆహ్వానించడం ద్వారా స్థానికంగా కొంత బలోపేతం కావచ్చని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందే శ్వరి, విశాఖలోని ఉత్తర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు వంటి వారంతా ఉమ్మడిగా పోటీ ఉంటుందని బలంగా విశ్వసించారు. కానీ, బీజేపీ తాజాగా తీసుకుంటున్న నిర్ణయాలు దానికి వ్యతిరేకంగా ఆలోచన వెనుక బలమైన కారణం ఉన్నట్టు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలోబలంపై అంచనాకు వచ్చి.. 2029 నాటికి రోడ్ మ్యాప్ వేయాలన్నది వారి మొదటి లక్ష్యం.

### ఆర్టిఫిషియల్ జ్యువెలరీ షాపును ప్రారంభించిన ఛైర్ పర్సన్ మాబున్నిసా

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 01-నంద్యాల పురపాలక సంఘం నందు భారత్ పట్టణ సమాఖ్య అధ్వర్యంలో పట్టణ ప్రగతి యూనిట్ కు సంబందించి ఆర్టిఫీషియల్ జ్యువెలరీ షాప్ ను మున్సిపల్ ఛైర్ పర్సన్ శ్రీమతి షేక్. మాబున్నిసా, గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాల ద్వారా వచ్చే అమౌంట్ మరియు పట్టణ సమాఖ్య ద్వారా ఇచ్చే ఋణాల ద్వారా ప్రతి ఒక్క మహిళ ఏదో ఒక జీవనోపాధి యూనిట్ ఏర్పాటు చేసుకొని తద్వారా కుటుంబ ఆదాయం పెంచుకోవాలని సూచించారు . కుటుంబ ఆదాయం పెరగడం వలన వారి పిల్లలకు మంచి విద్య, కుటుంబ సభ్యులకు మంచి ఆరోగ్యం ఇవ్వవచ్చు అని తెలియ చేశారు. అంతే కాకుండా ఇప్పటి నుండి పట్టణం లో ఉన్న మహిళలు అందరూ ఈ విధంగానే జీవనోపాధి యూనిట్ లు ఏర్పాటు చేసుకొని ఆదాయ వనరులను పెంచుకోవాలని సూచించారు.ప్రభుత్వం మహిళా సాధికారత కొరకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కె. విజయ భాస్కర్ రెడ్డి, సి ఓ లు, పట్టణ సమాఖ్య ప్రతి నిధినాగార్జునమ్మ అర్ పి లు మరియు మహిళ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన కోడుమూరు అసెంబ్లీలో ని యువత...



విభారె న్యూస్ కోడుమూరు ఫిబ్రవరి 1..భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు కునిగిరినీలకంఠ అధ్వర్యంలో కోడుమూరు అసెంబ్లీ సి.బెళగల్ మండలం ముడుమాల గ్రామానికి చెందిన భీమన్న గురువారం రోజు భారతీయ జనతా పార్టీ నరసింహరెడ్డినగర్ లో చేరారు భారత ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్నటువంటి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని బడుగు బలహీనవర్గాలకు చెస్తున్నటువంటి కృషిని చూసి నేను ఇలాంటి నాయకత్వం గ్రామీణ ప్రాంతాలకు న్యాయం చేస్తున్నారు గనుక చెరమన్నారు ఈకార్యక్రమంలో కోడుమూరు అసెంబ్లీ కో కన్వీనర్ వేల్పులగోపాల్ రాష్ట్ర కార్యవ్గ సభ్యులు నగురురిరాఘవేంద్ర ఓబిసి మోర్చ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మురళినాయుడు మల్లేష్ నాయుడు యువ మోర్చా జిల్లా అధ్యక్షులు కిషన్ చౌదరి మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఎల్వీ ఖాన్ హెవిలన్ బాబు మంజునాత్ శ్రీనివాసులు శ్రీరాము యాదవ్ సి.బెలగళ్ మండల అధ్యక్షులు దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు ఇంటర్వ్యూలు ఫిబ్రవరి 7న...

(కందుకూరు -, ):కళాశాల విద్యా శాఖ ఉత్తర్వుల మేరకు టీ.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు నందు 2023-24 విద్యాసంవత్సరంనకు ఖాళీగా ఉన్న కెమిస్ట్రీ అధ్యాపకుని పోస్టు భర్తీ చేయుటకు 07-02- 2024 (బుధ వారం) తేదీన 10.00 గం.లకు ఇంటర్వ్యూ నిర్వహించ బడును. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లను తీసుకొని ఫిబ్రవరి 7న ఉదయం 10 గంటలకు కళాశాల నందు హాజరు కావాల్సిందిగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కనీస అర్హత గా సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ నందు కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. బోధనానుభవం కలవారికి, నెట్, స్లెట్, సెట్, పిహెచ్.డి అర్హత కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఇంటర్వ్యూ సమయాన అభ్యర్థులు డెమో ఇవ్వవలసి ఉంటుంది.

# వారసుల కోసం నేతల టెన్షన్

విశాఖపట్టణం, ఫిబ్రవరి 1 ఉత్తరాంధ్రలోని పలు పార్టీల్లో కీలక నేతలుగా ఎదిగిన నాయకులు తమ వారసుల రాజకీయ భవితవ్యంపై మథనపడుతున్నారు. గడిచిన 20, 30 ఏళ్ల నుంచి రాజకీయాలు చేస్తూ.. అనేకసార్లు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పని చేసని ముఖ్యమైన నేతలు వచ్చే ఎన్నికల్లో తమ వారసులను రాజకీయ రంగప్రవేశం చేయించి.. శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని భావించారు. అందుకు అనుగుణంగా గ్రౌండ్‌ను చాలా మంది నాయకులు ప్రిపేర్ చేశారు. కానీ, ఆయా నేతలకు పార్టీ అధిష్టానం నుంచి వారసుల రాజకీయ రంగ ప్రవేశానికి గ్రీన్ సిగ్నల్ లభించకపోవడంతో మరోసారి పోటీ చేయాల్సిన పరిస్థితి వారికి ఏర్పడింది. వారసులను రంగ ప్రవేశం చేయించాలనుకునే వారి జాబితాలో వైసీపీతోపాటు టీడీపీలోనూ ఎక్కువగానే ఉంది. పార్టీ అధినాయకత్వ సూచనలతో సీనియర్ నేతలే మరోసారి బరిలోకి దిగాల్సి వస్తుండడంతో వారుసలకు మరికొంత కాలం నిరీక్షణ తప్పని పరిస్థితి ఏర్పడింది. వారుసుల రాజకీయ రంగప్రవేశం చేయించాలని భావించిన నాయకులు జాబితాలో సీనియర్ మంత్రి, ఉత్తరాంధ్రలో వైసీపీ కీలక నేతగా ఉన్న బొత్స సత్యనారాయణ ముందు వరుసలో ఉన్నారు. 2024 ఎన్నికల్లో రాజకీయ వారుసుడిని బరిలోకి దించాలని ఆయన ముందు నుంచీ భావిస్తూ వచ్చారు. ఇందుకోసం చాలా కాలం కిందటి నుంచే ఆయన గ్రౌండ్ ప్రిపేర్ చేశారు. మాజీ ఎంపీ, తాజా విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి, మంత్రి బొత్స సత్యనారాయణ కుమారుడు డాక్టర్ బొత్స సందీప్‌ను వచ్చే ఎన్నికల్లో బరిలోకి దించేందుకు సిద్ధమయ్యారు. డాక్టర్ బొత్స సందీప్ కూడా గత కొన్నాళ్లు నుంచి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తున్నారు. మెడికల్ క్యాంపులు, సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళుతున్నారు. కానీ, అనూహ్యంగా వైసీపీ అధిష్టానం బొత్స సందీప్ పోటీకి క్లియరెన్స్ ఇవ్వలేదు. ఈసారి కూడా బొత్స సత్యనారాయణ దంపతులు బరిలో ఉండాలని సీఎం జగన్ బలంగా ఆకాంక్షించారు. అందుకు అనుగుణంగానే వారి అభ్యర్థిత్వాలను ఖరారు చేయడంతో సందీప్ మరికొంత కాలం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.శ్రీకాకుళంజిల్లాలో వారుసులను

## బొత్స నుంచి అయ్యన్న కుమారుడి వరకు

బరిలో దించాలని భావిస్తున్న నాయకుల సంఖ్య అధికంగానే ఉంది. స్పీకర్ తమ్మినేని సీతారాం తన కుమారుడు చిరంజీవి నాగ్ ను పోటీ చేయించాలని భావించారు. అధిష్టానం నుంచి సానుకూలత రాకపోవడంతో ఆయనే పోటీకి సిద్ధపడుతున్నారు. ఇక్కడ ఆయనకు పోటీగా మరో వ్యక్తి బలంగా పని చేస్తుండడంతో ఇక్కడ పోటీ వాతావరణం నెలకొంది.ఇదే జిల్లాలో సీనియర్ మంత్రిగా ఉన్న ధర్మాన ప్రసాదరావు కుమారుడిని బరిలోకి దించాలని భావించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి నియోజకవర్గం అంతటా ఆయన కుమారుడు రామ్ మనోహర్ నాయుడు విస్తృతంగా పర్యటిస్తున్నారు. పల్లె నిద్ర వంటి కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో ఉంటున్నారు. ధర్మాన ప్రసాదరావు కూడా వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని, పార్టీకి పని చేస్తానన స్పష్టం చేశారు. కానీ, సీఎం జగన్ ఇందుకు అంగీకరించలేదని, మళ్లీ ఆయన్నే బరిలో దిగాలని కోరుతున్నట్టు చెబుతున్నారు. దీంతో తప్పని సరి పరిస్థితుల్లో మరోసారి బరిలో నిలిచేందుకు ధర్మాన సిద్ధమవుతున్నారు. మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్‌కూడా వారసుడిని అసెంబ్లీకి పంపించాలని ఉవ్విళ్లూరుతున్నారు. గత ఎన్నికల్లో జెడ్పీటీసీగా బరిలోకి దిగిన ఆయన కుమారుడు ధర్మాన కృష్ణ చైతన్య వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీకి వెళ్లేందుకు అనుగుణంగా పని చేసుకుంటూ వచ్చారు. కానీ, అధిష్టానం నుంచి అనుమతి రాకపోవడంతో మళ్లీ కృష్ణదాస్ పోటీకి సిద్ధపడుతున్నారు.తెలుగుదేశం పార్టీలోనూ వారసుల పోటీ ఎక్కువగానే ఉంది. మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు కుమారుడిని ఈ ఎన్నికల్లో బరిలోకి దించేందుకు సిద్ధమయ్యారు. ఎచ్చెర్ల నుంచి రామ్ మల్లిక్ నాయుడిని బరిలోకి దించాలని భావించి కళా.. పార్టీ నుంచి సానుకూలత రాకపోవడంతో మళ్లీ ఆయనే పోటీకి సిద్ధపడుతున్నారు. మాజీ మంత్రి ప్రతిభా భారతికూడా తన వారసురాలు కావలి గ్రీష్మను పోటీ చేయించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రాజాం అసెంబ్లీ నియోజకవర్గం సీటు కోసం తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు సాగిస్తున్నారు.

కానీ, పార్టీ నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఎదురు చూస్తున్నారు. విశాఖ జిల్లాలోనూ పలువురు సీనియర్ నేతల వారసులు సిద్ధంగా ఉన్నారు. ఇక్కడ తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు వారసులు రెడీగా ఉన్నారు. ఈ జాబితాలో మాజీ మంత్రులు అయ్యన్నపాత్రుడుకుమారుడు విజయ్, బండారు సత్యనారాయణమూర్తి కుమారుడు అప్పలనాయుడు ఉన్నారు. అయ్యన్నపాత్రుడు తనకు నర్సీపట్నం ఎమ్మెల్యే స్థానంతోపాటు కుమారుడికి అనకాపల్లి ఎంపీ స్థానాన్ని కేటాయించాల్సిందిగా అధిష్టానాన్ని కోరుతున్నారు. పార్టీ నుంచి ఇంకా సానుకూల స్పందన రాకపోవడంతో ఎదురు చూపులు తప్పడం లేదు. మాజీ మంత్రి బండారు కుమారుడు గడిచిన ఐదేళ్ల నుంచి పార్టీ వ్యవహారాలను పెందుర్తి నియోజకవర్గంలో చక్కబెడుతున్నారు. కానీ, పార్టీ ఇప్పట్లో అప్పలనాయుడుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం కనిపించడం లేదు. ఈ నియోజకవర్గంలో సీటును జనసేనకు ఇచ్చే అవకాశముందన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వారసుడి పేరు ప్రతిపాదించడం కంటే.. తన పేరుతోనే ముందుకు వెళ్లడం వల్ల ఫలితం ఉంటుందని సత్యనారాయణమూర్తి భావిస్తున్నట్టు చెబుతున్నారు. ఇక్కడి లెక్కలు ఆధారంగా అప్పలనాయుడు మరికొంత కాలం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రానున్న ఎన్నికలను అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. విజయమే లక్ష్యంగా పోటీకి సిద్ధమవుతున్నాయి. ఈ తరుణంలో రాజకీయ అనుభవం లేని వారసులను పోటీలోకి దింపడం వల్ల కొంత ఇబ్బంది ఎదురవుతుందని పార్టీ అధిష్టానాలు భావిస్తున్నాయి. సీనియర్ నాయకులు బరిలో దిగితే విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయని పార్టీ నాయకత్వాలు భావిస్తుండడం వల్లే.. వారసులకు క్లియరెన్స్ ఇవ్వడం లేదు. వారసులకు టికెట్లు ఇవ్వడం ద్వారా ప్రత్యర్థి పార్టీలకు విజయావకాశాలను పెంచే అవకాశముంటుందని సర్వేలు ద్వారా పార్టీలు గుర్తించాయి. అందుకే వారసులను ఈసారికి పోటీకి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

## స్థానికేతరులు వద్దు..స్థానిక అభ్యర్థులే ముద్దు

నందికొట్కూరు నంద్యాల జిల్లా నందికొట్కూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో స్థానికేతరునికి కేటాయించడం పట్ల దళిత సంఘాలు మండిపడుతున్నాయి. స్థానికులకుటిక్కెట్ కేటాయించకుండా.. ఎక్కడో కడప జిల్లాలో ఉండే వ్యక్తికి సీటు కేటాయించడంపై నందికొట్కూరు నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, ప్రజలు భగ్గుమంటున్నారు. స్థానికేతరుడు వద్దు ..రౌడీ మార్క్ రాజకీయం మనకు వద్దే వద్దు.. స్థానికులకే టిక్కెట్ కేటయించాలని ప్రస్తుతం సోషల్ మీడియాలో కరపత్రం వైరల్ గా మారింది. నందికొట్కూరు నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం సుధీర్ దారకు సమన్వయ కర్త బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసారు.

## వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య వార్...



కడప, ఫిబ్రవరి 1,జమ్మలమడుగు నియోజకవర్గంలోని ముద్దనూరు ప్రాంతంలో వైసీపీ, టీడీపీ శ్రేణులు ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు. పోలీసులు ఉన్నా.. వారి ముందే ఒకరికొకరు సవాళ్లు.. ప్రతి సవాళ్ల విసురుకున్నారు. వైసీపీ నుంచి కొంతమంది టీడీపీలో చేరుతున్నారన్న సమాచారంతోనే ఈ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని తెలుస్తోంది.కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని ముద్దనూరు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమీప బంధువు శశిధర్ రెడ్డి టీడీపీలోకి చేరడమే కాకుండా.. తనతో పాటు మరికొంతమందిని టీడీపీలో చేరుస్తున్నారన్న సమాచారంతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బంధువైన ముని రాజారెడ్డి.. శశిధర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన్ని తనతో రావాలని ఎమ్మెల్యే పిలుస్తున్నారన్నారు. ఇంతలో అక్కడ ఉన్న కొంతమంది శశిధర్ రెడ్డి వర్గీయులు ఆయన్ని అడ్డుకోవడంతో అసలు గొడవ మొదలైంది. అది చినికి చినికి గాలి వానలా మారి వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య రాళ్లురువుకునేలా చేసింది. ఇంతలో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, టీడీపీ ఇన్‌ఛార్జ్ భూపేష్ రెడ్డి ఘటనాస్థలానికి చేరుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. రెండు వర్గాల వారు పోలీసులు ఉన్నా.. సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకున్నారు. ఇంతలో పోలీసులు టీడీపీకి సంబంధించిన నేతలను అక్కడి నుంచి పంపించడంతో.. వారు ముద్దనూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై, ఆయన అనుచరులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఇదిలా ఉండగా.. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన సమీప బంధువు శశిధర్ రెడ్డితో మాట్లాడి.. ఆయనకు వైసీపీ కండువా కప్పి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. కావాలనే మా కుటుంబంలో టీడీపీ వాళ్లు చిచ్చు రేపుతున్నారని.. ఫ్యాక్షన్ రాజకీయాలకు ఆదినారాయణ రెడ్డి, ఆయన సోదరులు ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. గతంలో మాదిరిగా జమ్మలమడుగును ఫ్యాక్షన్ అడ్డాగా మార్చాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. బహిరంగంగా కొట్టుకోవాలంటే కొట్టుకుందామని ఇలా ఇళ్లల్లోకి వెళ్లి బంధువుల మధ్య చిచ్చుపెట్టడం మానుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. కావాలనే వైసీపీ కార్యకర్తలను బలవంతంగా ప్రలోభపెట్టి టీడీపీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారని.. ఇలాంటి రాజకీయాలు మేము చేస్తే జమ్మలమడుగులో ఏ విధంగా ఉంటుందో ఆలోచించుకోవాలని సుధీర్ రెడ్డి అన్నారు. ఇలా ఇరు వర్గాలకు చెందిన కార్యకర్తలు ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకుంటూ.. స్థానికంగా ఉద్రిక్త వాతావరణాన్ని నెలకొల్పారు. దీంతో వారిని సద్దుమనిగించేందుకు పోలీసులు భారీగా మోహరించారు.

# పాలిటిక్స్ నుంచి గల్లా ఫ్యామిలీ దూరం

గుంటూరు, ఫిబ్రవరి 1, దాదాపు 5 దశాబ్దాలకు పైగానే చిత్తూరు జిల్లా పాలిటిక్స్ లో కీలకంగా వ్యవహరించిన గల్లా ఫ్యామిలీ 2024 సార్వత్రిక ఎన్నికలకు ఎందుకు దూరమైంది. రాజగోపాల్ నాయుడు నుంచి గల్లా జయదేవ్ వరకు సాగిన పొలిటికల్ ప్రయాణం ఎందుకు అర్ధంతరంగా ఆగింది. అసలు గల్లా ఫ్యామిలీ ఆంతర్యమేంటి..? ఇదే ఇప్పుడు గల్లా కుటుంబం అనుచరుల్లో, జిల్లా ప్రజల్లో ఆసక్తికర చర్చ అయ్యింది. దశాబ్దాలకు పైగా రాజకీయ చరిత్ర కలిగిన గల్లా కుటుంబం రాజకీయాలకు దూరం కావడమే పొలిటికల్ సర్కిల్స్ లో సంచలనంగా మారింది.ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన గల్లా ఫ్యామిలీ పాటూరు రాజగోపాల్ నాయుడు నుంచి గల్లా జయదేవ్ వరకు సాగింది. మాజీ ఎంపీ రాజగోపాల్ నాయుడు నుంచి రాజకీయ వారసత్వాన్ని అందుకున్న కూతురు గల్లా అరుణ కుమారి ఆ తరువాత కొడుకు జయదేవ్ కు భాద్యతలు అప్పగించింది. రాయలసీమ పాలిటిక్స్ లో రాణించిన గల్లా అరుణ కుమారి నుంచి పొలిటికల్ ఓనమాలు నేర్చుకున్న గల్లా జయదేవ్ ఆంధ్రా ప్రాంతంలో పాలిటిక్స్ లో సక్సెస్ అయ్యారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి నుంచి బరిలో దిగి గుంటూరు ఎంపీగా గెలుపొందారు. ఇలా 5 ధశాబ్దాలకు పైగా రాజకీయం చేసిన మూడు తరాల కుటుంబం ఇప్పుడు పాలిటిక్స్ కే గుడ్ బై చెప్పడం ఏపీ పాలిటిక్స్ లో సంచలనంగా మారింది.రూ. వేల కోట్ల ఆస్తులతోపాటు రాజకీయాల్లో రాణించే సత్తా ఉన్న ఫ్యామిలీ నో పాలిటిక్స్ అంటోంది. ఈ నిర్ణయమే కేడర్ లోనూ పెను దుమారమైంది. రాజకీయాలకు ఇక సెలవని ప్రకటించిన గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ చేసిన ప్రకటన ఆ పార్టీకే కాదు అనుచర గణాన్ని నివ్వెరపరిచేలా చేసింది. గల్లా జయదేవ్ తల్లి మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి సైతం 2014 ఎన్నికల్లో ఓటమి తరువాత దాదాపు దూరంగానే ఉండిపోయారు. కొన్నేళ్లుగా రాజకీయాలకే డిస్టెన్స్ పాటిస్తున్న గల్లా అరుణ ఇప్పుడు కొడుకు నిర్ణయాన్ని కూడా ప్రభావితం చేశారని తెలుస్తోంది.1955లో పాటూరు రాజగోపాల్ నాయుడు ఎమ్మెల్యేగా రాజకీయాల్లోకి వచ్చిన కుటుంబం సుదీర్ఘ రాజకీయమే చేసింది. ఎన్ జీ రంగా సహచరుడుగా పాటూరు రాజగోపాల్ నాయుడు 1950 ఆ మద్య కాలంలో రాజకీయాల్లో అడుగుపెట్టి రాణించాడు. చిత్తూరు జిల్లాలోని తవణంపల్లె నియోజకవర్గం నుంచి 1955లో కృషికార్ లోక్ పార్టీ అభ్యర్థిగా, 1962లో స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా శాసనసభకు ఎన్నికయ్యారు పాటూరు రాజగోపాల్ నాయుడు. 1972లో శాసన మండలి సభ్యుడుగా పనిచేశారు. అలాగే చిత్తూరు లోక్ సభ నియోజకవర్గం నుంచి 1977లో కాంగ్రెస్ అభ్యర్థిగా, 1980లో ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు రాజగోపాల్ నాయుడు. జిల్లాలో అనేక సామాజిక కార్యక్రమాలతో జనం లో నిలిచిన రాజగోపాల్ నాయుడును తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కూడా తన రాజకీయ గురువుగా చెప్పుకుంటారు.రాజగోపాల నాయుడు రాజకీయ వారసురాలిగా గల్లా అరుణకుమారి దాదాపు 35 ఏళ్ల క్రితం రాజకీయాల్లో అడుగుపెట్టారు. 1989 లో తొలిసారిగా చంద్రగిరి నుంచి శాసనసభలో అడుగుపెట్టారు. నాలుగు సార్లు గల్లా అరుణ చంద్రగిరి ఎమ్మెల్యేగా విజయం సాధించి, రెండుసార్లు ఓటమి చెందింది. వై ఎస్ రాజశేఖర రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిల హయంలో మంత్రి కూడా పనిచేశారు. రాష్ట్ర విభజనతో కాంగ్రెస్‌కు దూరమై టీడీపీలో చేరిన అరుణ కుమారి చంద్రగిరి నుంచి పోటీ చేసి, 2014లో ఓటమిని చవిచూశారు. అదే ఎన్నికల్లో కొడుకు వారసుడిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు.గుంటూరు పార్లమెంటుకు పోటీ చేసిన గల్లా జయదేవ్ ఎంపీగా లోక్ సభలో అడుగు పెట్టారు. 2019 ఎన్నికల్లోనూ జయదేవ్ గెలవగా ఆ ఎన్నికల్లో చిత్తూరు జిల్లా రాజకీయాలకు దూరంగా ఉండిపోయిన గల్లా అరుణకుమారి ఆ తర్వాత యాక్టివ్ పాలిటిక్స్ కు దూరమయ్యారు. అయితే వరుసగా రెండుసార్లు గుంటూరు ఎంపీగా గెలిచిన జయదేవ్ మూడోసారి పోటీకి చేయడానికి సుముఖత చూపకపోగా ఏకంగా క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. తండ్రి, ప్రముఖ పారిశ్రామిక వేత్త గల్లా రామచంద్ర నాయుడుకు రిటైర్మెంట్ ఇచ్చిన అమరరాజా కంపెనీ కోసం పూర్తి స్థాయిలో పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు రాజకీయాలకు వీడ్కోలు పలికారు.గల్లా కుటుంబం రాజకీయాలకు గుడ్ బై చెప్పడం వెనుక రాజకీయ కారణాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చాక గల్లా కుటుంబానికి చెందిన అమరరాజా సంస్థ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. రూ. వేలకోట్ల టర్నోవర్ కలిగిన సంస్థకు ప్రభుత్వం నుంచి చిక్కులు ఎదురు కావడం గల్లా కుటుంబాన్ని బాధించింది. టీడీపీ ఎంపీగా పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్' అంటూ చేసిన స్పీచ్‌లు కూడా ఒక కారణమే అన్న చర్చ నడుస్తోంది. సంస్థ మనుగడ, విస్తరణ కు రాజకీయాలు అడ్డంకి కాకూడదని భావించిన జయదేవ్ రాజకీయాలకు దూరంగా ఉందాలన్న నిర్ణయాన్ని ప్రకటించారని తెలుస్తోంది. పలు పారిశ్రామిక దిగ్గజాలు రాజకీయాలకు దూరంగా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్న జయదేవ్, ఇకపై నో పాలిటిక్స్ అని తేల్చి చెప్పారు. రాజకీయ ఇబ్బందులు, ఒత్తిళ్లు తో పాటు సొంత వ్యాపారాల కోసం రాణించిన పాలిటిక్స్ ను కాదనుకుంది గల్లా ఫ్యామిలీ.మొత్తం మీద ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయాల్లో 5 దశాబ్దాలకు పైగా క్రియాశీలక పాత్ర పోషించిన గల్లా కుటుంబం రాజకీయాలకు దూరమైనా అనుచ గణం మాత్రం రాజకీయంగా రాణించేందుకు గల్లా కుటుంబం ఆశీస్సుల కోసం తాపత్రయపడుతోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాతో పాటు గుంటూరు జిల్లాలోని పొలిటికల్‌గా ఎదిగేందుకు గల్లా ఫ్యామిలీ సపోర్టును ఆశిస్తోంది. రాబోయే ఎన్నికల్లో టికెట్స్ కోసం ప్రయత్నిస్తున్న ఆశావాహులు పొలిటికల్ గా సైలెన్స్ ను పాటిస్తున్న గల్లా ఫ్యామిలీ అండదండల కోసం ఆశపడుతుండగా గల్లా ఫ్యామిలీ అంతర్యమేంటో మాత్రం అర్థం కాకపోతోంది. మిలియన్ డాలర్స్ ప్రశ్నగా కేడర్ లో మిగిలిపోయింది..!

## దెందులూరులో వైసిపి, టీడీపీ నేతల సవాళ్లు..ఉద్రిక్తత

దెంగులూరు,పెదవేగి దాడుల ఘటన తర్వాత దెందులూరు మండలం సోమవరప్పడులో టిడిపి వైసిపి శ్రేణులు ఒక్కసారిగా ఎదురుపడ్డారు."బాబు షూరిటీ" కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి సోమవరప్పాడులో దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సహా పలువురు టిడిపి నాయకులు పాదయాత్రగా పర్యటించారు.అదే సమయంలో వైకాపా నేతలు కాన్వాయ్ తో అటుగా వచ్చారు. కాన్వాయ్ ఆపి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు వారిని వారించినా వినలేదు. కాన్వాయ్ లోనే ఉన్న వైసిపి ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి సలహాతోనే కవ్వింపు చర్యలు పాల్పడ్డారని టిడిపి నాయకుల ఆరోపణ. దాంతో వాగ్వాదం మొదలయింది. వాహనాలు దిగి వస్తే చూసుకుందాం అంటూ టిడిపి నాయకుల సవాళ్లు విసిరారు. తరువాత వైకాపా నేతలు వెళ్లిపో?యారు

## వైసీపీలో కొనసాగుతున్న ఇన్చార్జ్ మార్పు ప్రక్రియ

విజయవాడవైకాపాలో ఇన్ ఛార్జుల మార్పు ప్రక్రిక కొనసాగుతోంది. మరికొన్ని స్థానాల్లో ఇన్చార్జ మార్పునకు అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు 72 మందిని మార్చింది వైసీపీ అధిష్ఠానం. 1 59 ఎమ్మెల్యే, 13 ఎంపీస్థానాలకు ఇన్చార్జ్లను ప్రకటించారు. మూడు ఎంపీ స్థానాల్లో పాతవారినే కొనసాగించే అవకాశం వున్నట్లు సమాచారం.

## తెరపైకి ప్రత్యేక హోదా...

విజయవాడ, ఫిబ్రవరి 1, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకహోదా అంశంపై ప్రధాన రాజకీయ పార్టీలు ఎప్పుడో మాట్లాడటం మానేశాయి. టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ప్రత్యేకహోదాను ఎన్నికల అంశంగా చేసేందుకు ఆసక్తిగా లేవు. కానీ షర్మిలతో పాటు జై భారత్ నేషనల్ పార్టీ చీఫ్ జేడీ లక్ష్మినారాయణ హోదా అంశాన్ని గట్టిగా తెరపైకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు ఢిల్లీ రాజకీయాలకు ముడి పెడుతున్నారు. ప్రజలలో చైతన్యం రావాలి.. ఏపీకి ప్రత్యేక హోదా విషయం పోరాడాలి అని పిలుపునిచ్చారు జై భారత్ పార్టీ నేత, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ.. విభజన హామీలు, ప్రత్యేక హోదా సాధించేందుకు అనేక అవకాశాలు వచ్చాయి.. 2019 నుంచి ప్రతిసారీ రాష్ట్రానికి చెందిన ఉభయపార్టీలు.. ఎన్డీఏకు మద్దతు పలికారు. అడకముందే మద్దతు తెలుపుతున్నారు. ప్రత్యేక హోదాపై టీడీపీ, వైసీపీకి చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం కాదు.. ముగించిన హామీగా పేర్కొన్నారు. 22 ఎంపీలు ఇస్తే ప్రత్యేక హోదా కోసం కేంద్రంపై సీఎం వైఎస్ జగన్ ఒత్తిడి తీసుకురాలేకపోతున్నారని విమర్శించారు లక్ష్మీనారాయణ.. 14వ ఫైనాన్స్ కమిషన్ ఎక్కడా ప్రత్యేక హోదా ఇవ్వకూడదని చెప్పలేదన్న ఆయన.. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలంటే ఇవ్వొచ్చని కమిషన్ చెప్పిందని గుర్తుచేశారు.

# ఒకే రోజు బ్రహ్మోత్సవం

తిరుమల, ఫిబ్రవరి 1,సూర్య జయంతి సందర్భంగా ఫిబ్రవరి 16వ తేదీన తిరుమలలో రథసప్తమి పర్వదినం జరుగనుంది. ఈ సందర్భంగా ఏడు వాహనాలపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం వివరాలను వెల్లడించింది.పవిత్రమైన మాఘ మాసంలో శుక్ల పక్ష సప్తమి తిథిని రథ సప్తమి లేదా మాఘ సప్తమి అని పిలుస్తారు. ఈ పరమ పవిత్రమైన రోజున శ్రీ సూర్యదేవుడు జన్మించాడని, ప్రపంచం మొత్తానికి జ్ఞానం ప్రసాదించాడని వేదాల ద్వారా తెలుస్తోంది. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని భారీ సంఖ్యలో తిరుమలకు విచ్చేసే భక్తుల కోసం టీటీడీ విస్తృతమైన ఏర్పాట్లు చేస్తోంది. రథసప్తమిని మినీ బ్రహ్మోత్సవాలు అని కూడా అంటారు.

వాహనసేవల వివరాలు :

తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు

(సూర్యోదయం ఉదయం 6.40 గంటలకు) ? సూర్యప్రభ వాహనం

ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ? చిన్నశేష వాహనం

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ? గరుడ వాహనం

మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు ? హనుమంత వాహనం

మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు ? చక్రస్నానం

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ? కల్పవృక్ష వాహనం

సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ? సర్వభూపాల వాహనం

రాత్రి 8 నుంచి 9 గంటల వరకు ? చంద్రప్రభ వాహనం

రథసప్తమని పర్వదినం కారణంగా ఫిబ్రవరి 16వ తేదీన ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది. కాగా, సుప్రబాతం, తోమాల, అర్చన ఏకాంతంలో నిర్వహిస్తారు.

విశేష పర్వదినాలు

తిరుమల శ్రీవారి ఆలయంలో ఫిబ్రవరి నెలలో జరుగనున్న విశేష పర్వదినాలను వెల్లడించింది టీటీడీ. ఆ వివరాలు ఇలా ఉన్నాయి?

? ఫిబ్రవరి 9న శ్రీ పురందరదాసుల ఆరాధనోత్సవం.

? ఫిబ్రవరి 10న తిరుకచ్చినంబి ఉత్సవారంభం.

? ఫిబ్రవరి 14న వసంతపంచమి.

? ఫిబ్రవరి 16న రథసప్తమి.

? ఫిబ్రవరి 19న తిరుకచ్చినంబి శాత్తుమొర.

? ఫిబ్రవరి 20న భీష్మ ఏకాదశి.

? ఫిబ్రవరి 21న శ్రీ కులశేఖరాళ్వార్ వర్ష తిరునక్షత్రం.

? ఫిబ్రవరి 24న కుమారధార తీర్థముక్కోటి, మాఘ పౌర్ణమి గరుడసేవ.

తిరుపతి శ్రీ కోదండ రామాలయంలో ఫిబ్రవరి నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి.

## నేటితో ముగుస్తున్న మహానంది దేవస్థానం పాలక మండలిపదవి కాలం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 01- నంద్యాల జిల్లా మహానంది మండలం మహానంది క్షేత్రంలో పాలక మండలి సభ్యుల పదవీకాలం శుక్రవారం తో ముగుస్తున్నది. పాలక మండలి సభ్యులు ఉన్న కాలంలో తీసుకున్న నిర్ణయాలు ఎన్ని - అమలు చేసినవి ఎన్ని- శ్వేత పత్రం విడుదల చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు. ఆలయ పునర్నిమానం, ప్రారంభోత్సవాలు, కుంభాభిషేక కార్యక్రమాలు నిర్వహించడానికి శ్రీ మహానంది దేవస్థానం పాలకమండలి మరియు కార్య నిర్వహణ అధికారి గత కొన్ని నెలల ముందు శ్రీ మహానంది క్షేత్రానికి ఈ మహా కుంభాభిషేక కృతువును చేయాలని నిర్ణయించారు.కానీ దేవస్థానం పాలకమండలి సభ్యులు పదవి గడువు ముగిస్తుండడంతో ఈ కార్యక్రమం జరుగుతుందో లేదో అని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . దీనిపై అధికారులు చేస్తారా (లేక) మౌనం పాటిస్తార అనే విషయం ఆ శివయ్య కే ఎరుక.

## రవాణా శాఖ అధికారి కార్యాలయంలో వాహన చోదకులకు వైద్య పరీక్షలు.



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 01-రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో వివిధ వాహన డ్రైవర్లకు బిపి, షుగర్ కంటిచూపు ,ఈసీజీపరీక్షలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, రోడ్డు నియమాలపై అవగాహన కల్పించారు . మరియు కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన గుడ్ సమ్మరిటన్ పథకం పై అవగాహన కల్పించారు. . ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా లోని విద్యాసంస్థల వాహన డ్రైవర్లకు వైద్య పరీక్షలు స్థానిక శాంతిరాం వైద్య కళాశాల వారి వైద్య బృందం సహకారంతోనిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి జి.వి .శివారెడ్డి మరియు ఎం వి ఐ లు జి శ్రీకాంత్ జి టి నాయుడు రవిశంకర్నాయక్, ఏ ఎం వి ఐ జి సుబ్బయ్య, ఏవో గురుమూర్తి సిబ్బంది పాల్గొన్నారు

## 3వ తేదీ శనివారం అష్టమి సందర్భంగా దత్తాత్రేయ స్వామికి అనఘాష్టమి వ్రతం...



విభారె న్యూస్ ఫిబ్రవరి 01 కర్నూలు (జిల్లా ప్రతినిధి). .03-02-2024వ తేదీన శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం నందు శనివారం అష్టమి సందర్భంగా శ్రీ దత్తాత్రే య స్వామి వారికి అనఘాష్టమి వ్రతం నిర్వహించబడునుఈ వ్రతం చేసుకోవడం వల్ల గురుబలంపెరుగుతుందిఉద్యోగము, వివాహములోఆటంకాలుతొలుగుతాయి,విద్య బుద్ధులు కలుగుతాయి, వైవాహిక జీవితంలో సమస్యలు తొరిగిపోయి,సకల కష్టాల నుండి విముక్తి పొంది స్వామి వారి అనుగ్రహం కలుగుతుంది.అలాగే శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి దత్త ఫలం భక్తాదులు కట్టుకొని స్వామివారి సంపూర్ణ అనుగ్రహమును పొందగలరని కోరుకుంటున్నాము.ప్రధాన అనఘాష్టమి వ్రతం ప్రధానముగా -1116/-సామూహికంగా -300/-సంకల్పం -116/-దత్త హోమంప్రధానంగా:3500/- హోమ సంకల్పం :116/- వివరములకు సంప్రదించగలరు .9440533770 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## సలీం నగర్ టిడిపి కి చెందిన 20 కుటుంబాలు వైఎస్ఆర్ పార్టీలో చేరిక



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 01-నంద్యాల పట్టణం 35వ వార్డు పరిధిలోని సలీం నగర్ కు చెందిన 20 కుటుంబాలు గురువారం నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సమక్షంలో జేసిహెచ్ కన్వీనర్ ధాల్ మిల్ అమిర్, స్థానిక కౌన్సిలర్ షేక్ బాషిద్,గౌస్ పైలెట్,అదిల్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు . వీరందరిని ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి హృదయ పూర్వకంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారిని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలోని సలీం నగర్ ప్రాంతంలో అందరూ ఐకమత్యంగా కలిసిమెలిసి ఉండడం చాలా సంతోషంగా ఉందని. ఈ 5 సంవత్సరాలలో రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి, సుపరిపాలన, అలాగే నంద్యాల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన వీరంతా కలసి వచ్చి వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వైయస్సార్ పార్టీలో చేరిన అందరిని ప్రత్యేకంగా అభినందించారు. సలీం నగర్ ప్రాంతంలో అర్బన్ హెల్త్ సెంటర్, డ్రైనేజీ , సిసి రోడ్లు, కల్వర్టులు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. రానున్న ఎన్నికల్లో సలీం నగర్ వాసులు అందరూ ఏకతాటిపై నిలిచి వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా ఉండడం శుభపరిణామన్నారు. నంద్యాలలో తిరిగి వైఎస్ఆర్సిపి జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షఫీవుల్లా, సోహెల్,యూనిస్, అబ్దుల్లా,ఫాజిల్,మున్వర్ అలీఖాన్,నూరుల్లా, గణేష్,సమీర్,సా కైలన్,ఇమ్రాన్,మునల్ అలీ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయండి

**జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**





--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 01-రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం నంద్యాల మండలం చాపిరేవుల సచివాలయ కేంద్రంలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పని తీరుపై జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నవరత్నాలు -పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలను లబ్దిదారుల పేరు మీద రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు కన్వేయన్స్ డీడ్స్ కూడా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన ఆస్తిపై 10 సంవత్సరాల తర్వాత సంపూర్ణ శాశ్వత హక్కులు వస్తాయన్నారు. సబ్ రిజిస్ట్రార్ సునంద, నంద్యాల తాసిల్దార్ శ్రీనివాసులు రెవెన్యూ సిబ్బంది తదితరులు జాయింట్ కలెక్టర్ వెంట వున్నారు.అనంతరం జాయింట్ కలెక్టర్ నంద్యాల పట్టణంలోని సాదిక్ నగర్ లో వార్డ్ నెంబర్ 21 కు సంబంధించిన ప్రాంతంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసే యండియు వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తూ డీఎస్ఓ, ఎఎస్ఓ లకు తగు ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ వెంట డీఎస్ఓ. డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ రావు తదితరులు ఉన్నారు .

## మెగా డీఎస్సీ కాదు మెగా మోసం

**నిరుద్యోగులతో జగన్ ప్రభుత్వం పతనమే**
**ఎం.రాజు , ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి**




కోసిగి,ఫిబ్రవరి 01(విభారె న్యూస్) ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి ఐదేళ్ళగా నిరుద్యోగులను ఊరించి మెగా మోసం చేశారని, అంతే కాకుండా అప్రంటిస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని అఖిలభారత యువజన సమాఖ్యతాలూకా కార్యదర్శి ఎం.రాజు అన్నారు. స్థానిక కోసిగిలో ఏఐవైఎఫ్ సమావేశంలో మాట్లాడుతూ నాణ్యమైన విద్య, ఉన్నత విద్యా ప్రతి ఒక్కరికి అందాలని పదేపదే చెప్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయ ఉద్యోగాలే భర్తీ చేయలేదన్నారు. నాడు నేడు పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని అయితే పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోతే ఖర్చు అంతా వృధా కాదా..? అని వారు ప్రశ్నించారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో 25,000 ఉపాధ్యాయులు ఖాళీగా ఉన్నాయని వాటిని మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని ఐదేళ్ళుగా ఊరించి ఊరించి ఇప్పుడు చావు కబురు చల్లగా చెప్పినట్లు 6,100 ఇవ్వటం మెగా మోసం అని వారు అన్నారు. అందులోనూ అప్రెంటిస్ విధానం తీసుకువస్తున్నారని అప్రెంటిస్ విధానం రద్దు చేయాలని వారు తెలిపారు.ఐదేళ్ళుగా కోచింగ్ సెంటర్లలో, హాస్టల్లో, రూమ్ లలో ఉంటూ డీఎస్సీ కోసం సిద్ధమవుతున్నారని దీని వల్ల ఐదేళ్లు కాలంతో పాటు, డబ్బు, ప్రభుత్వ విధానాల వలన వృధా అయిందన్నారు. మెగా మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులే కుల్చుతారని వారు అన్నారు. మెగా డీఎస్సీ ఇవ్వకపోతే మెగా ఓటమి తప్పదన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు రాజు, సుమంత్, జీవన్, ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు వీరేష్ పాల్గొన్నారు.


## రాహుల్ పై దాడి అప్రజాస్వామికం..: ఎన్ ఎస్ యు ఐ..






విభారె న్యూస్ ఫిబ్రవరి 1 కర్నూలు (జిల్లా ప్రతినిధి).. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై దాడి అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం. ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ న్యాయ జోడో పాదయాత్ర సందర్భంగా పశ్చిమ బెంగాల్లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ పై అల్లరి మూకలు దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ నాయకులు పర్యటనలు, సభలు, సమావేశాలు నిర్వహించుకునే హక్కు ఉందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పాదయాత్ర చేస్తున్న రాహుల్ గాంధీకి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాహుల్ కు లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ప్రత్యక్ష పార్టీల నాయకులు భౌతిక దాడులకు దిగడం క్షమించరాని నేరం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా పశ్చిమబెంగాల్ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని, అలాగే దాడులకు దిగిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపికి దేశ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన రాహుల్ గాంధీ దేశ పాదయాత్రను ఆపలేరు అన్నారు.

## 09.02.2024 శుక్రవారం శ్రీనివాస కళ్యాణం..



విభారె న్యూస్ ఫిబ్రవరి 1 ఎమ్మిగనూరు.వెంకటాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి నెల శ్రవణా నక్షత్ర ము నందు శ్రీ శ్రీనివాస కళ్యాణం సామూహికంగా జరపడం జరుగుతుంది కావున భక్తాదులు చేయించ దలచినవారు 200 రూపాయలు చెల్లించి మీ పేరును నమోదు చేయించుకోవలెను 09 /02/2024 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రవణా నక్షత్రము నందు శ్రీనివాస కళ్యాణం చేయడం జరుగుతుంది. వేదిక : శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, వెంకటాపురం. కర్త్రు సేవ : 5000రూపాయలు ఉంటుంది (దంపతులు కూర్చోబెట్టి వారితో కైకర్యాలని చేయించి. కల్యాణ ప్రసాదం ఇవ్వబడును) ఆలయ అర్చకులు మొబైల్ నెంబర్ ,9052510491..

## యంపీటీసి మల్లికార్జున మృతి బాధాకరం.. పి మురళీ మోహన్ రెడ్డి



కోసిగి, ఫిబ్రవరి 01(విభారె న్యూస్) మండలం పరిధిలోని వందగల్లుగ్రామ యంపీటీసి మాలదాసరి మల్లికార్జున (32) చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదానికి గురై మరణించడం చాలా బాధాకరమని కోసిగి మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం నాడు యంపీటీసి మల్లికార్జున మృతదేహానికి మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి ,యంపీపీ ఈరన్న పూలవూలలు వేసి నివాళులర్పించారు.మల్లికార్జున కుటుంబానికి రాంపురం రెడ్డి సోదరులు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని హామీ ఇనన్నా,కుటుంబ సభ్యులను మురళీ రెడ్డి ఓదార్చారు.అనంతరం తక్షణ సహాయం క్రింద 10వేల రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు మురళీ రెడ్డి అందజేశారు.ఆయన వెంట గ్రామ సర్పంచ్ కాల్వ లక్ష్మయ్య జడ్ల అంజినయ్య,యన్ నరసింహులు, ఈరన్న తదితరులు నివాళులు అర్పించారు.

## మహిళల అభివృద్దే జగనన్న లక్షం : మాబున్నిసా మున్సిపల్ చైర్ పర్సన్





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 01-పట్టణంలో గురువారం పట్టణ పేదరిక నిర్మూ లన సంస్థ (మెప్మా) వారి ఆధ్వర్యము లో 14, 18, 26, 27, 34, 24, 28,29, 32వ వార్డుల యందు వైయస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాలు సంబంధిత కౌన్సిలర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా , వైస్ చైర్మన్ పాంషావలి. సంబంధిత కౌన్సిలర్స్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మాట మేరకు నాల్గవ విడత ఆసరా అమౌంట్ సంబంధిత సంఘాలకు విడుదల చేయడం జరుగుతుంది అని తెలియజేసారు. మహిళా అభివృద్ధి ద్వారానే మన కుటుంబ అభివృద్ధి జరుగుతుందని గట్టిగా నమ్మిన వ్యక్తి మన జగనన్న, ప్రభుత్వ పథకాలలో మహిళలకు పెద్దపీట వేస్తూ, నామినేషన్ పోస్టులలో మరియు నామినేటెడ్ పనులలో చట్టం చేసి 50 శాతం మహిళల కేటాయించిన ఘనత మన జగనన్నకు మాత్రమే సాధ్యం అని తెలియజేసారు. మన ప్రభుత్వం ద్వారా పొందే లబ్ధితో మీ జీవనోపాదులు మెరుగు పరుచుకొని తద్వారా కుటుంబ ఆదాయ వనరులు పెంచుకోవాలి అని తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో ఎక్స్ చైర్ పర్సన్ శ్రీమతి సులోచనమ్మ , సంబంధిత వార్డు కౌన్సిలర్ లు అయిన , శ్రీమతి మలికి రెడ్డి లలిత , శ్రీమతి శేహనాజ్ , శ్రీ చంద్ర శేఖర్ కో ఆప్షన్ సభ్యులు అయిన శ్రీమతి శోభ వార్డు ఇంచార్జిలు అయిన సోమశేఖర్ రెడ్డి , బాషా , జాకీర్ , రహంతుల్లా , మెప్మా సీఎంఎం భాస్కర్ రెడ్డి, టీ.ఎం.సి. సుజాత, సి.ఓ లు సరళా దేవి, శిరీష, అదేమ్మ, సభిహా , ఆర్.పి లు, సచివాలయ సిబ్బంది మరియు పొదుపు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190